# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామా,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

గురువారం 09-10-2025 పేజీలు : 6




# మండలంలో జోరుగా లిక్కర్ దందా

- వైన్స్ యజమానుల కాసుల కక్కుర్తి-ఆటోలలో హెూమ్ డెలివరీ
- బేల్ట్ షాపుల్లో ఫూల్... లోడ్...అధిక ధరతో అక్రమార్జన
- అధికారుల అండదండలతో మూడు పూలు ఆరు కాయలుగా బెల్ట్ షాపుల్లో జోరుగా దందా
- ముడుపులు వసూలు చేయడానికి ప్రత్యేకం ఆ డ్రైవర్
- వృద్ధుల పై నామ మాత్రపు బైండోవర్ కేసులు



**పర్వతగిరి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** అధికారుల అలసత్వాన్ని అదునుగా చేసుకున్న వైన్ షాప్ యజమానులు పది నుండి ఇరువై రూపాయలు అదనంగా బెల్ట్ షాపులకు విక్రయించడంతో వారు మరో 20 రూపాయలు అదనంగా తీసుకుని ప్రజలకు అంటగడుతున్నారు. ప్రొఫెషనల్ ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ మండల వ్యాప్తంగా పూర్తిగా కొరవడిందని స్థానికులు అంటున్నారు.

మిగతా 4లో...

## నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు..

- మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి
- స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్
- రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని



**హనుమకొండ, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ,అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

మిగతా 6లో...




## జిల్లాలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

- జిల్లాస్థాయి అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం
- అవగాహన ఉంటే చాలు సమాచారం ఇవ్వడం సులవు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

2 లో..



## సమన్వయంతో ముందుకు సాగుదాం

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

మిగతా 5లో...

# సీజేఐ పై దాడి అమానుషం

**- సమతా సైనిక దళ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్**

**వెంకటాపురం,అక్టోబర్08(ప్రజాజ్యోతి):**సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై దాడి అమానుషమని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు మార్షల్ దుర్గం నగేష్ అన్నారు.ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ..భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే విధంగా సీజేఐ గవాయిపై చేసిన దాడిని ఖండిస్తున్నట్లు తెలిపారు.నిందితుడైన న్యాయవాది రాకేష్ కిషోర్ ను బహిరంగంగా ఉరితీయాలని సమతా సైనిక దళ్ డిమాండ్ చేస్తోందన్నారు.సనాతన హిందూ ధర్మం పేరుతో మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ సుప్రీంకోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్పై పాదరక్ష విసరడం అత్యంత దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇది కేవలం వ్యక్తిగత దాడి కాదని,దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ,రాజ్యాంగ పునాదులపైజరిగిన దాడి అని తెలిపారు.ఈ ఘటన వెనుక హిందూ మతోన్మాద శక్తుల హస్తం స్పష్టంగా కనిపిస్తోందని సంఘ్ పరివార్ఆశ్రయంతోబీజేపీవీరినిపెంచిపోషిస్తోందని ఆరోపించారు.సనాతన ధర్మాన్ని తామే కాపాడుతున్నామని చెప్పుకునే బీజేపీకిసిగ్గుచేటని తెలిపారు.జస్టిస్ గవాయ్ పై ఆర్ఎస్ఎస్ ముసుగులో ఉన్న అరాచక న్యాయవాది రాకేష్ కిషోర్ తన బూటు విసిరి దాడికి పాల్పడినాడని,ఇది ఆర్ఎస్ఎస్ పథకం ప్రకారం చేసిన దాడి అని అన్నారు.ఈ దాడులు కేవలంజస్టిస్గవాయ్పైనమాత్రమేకాదు,భారతదేశపు రాజ్యాంగం,స్వతంత్ర న్యాయ వ్యవస్థ,ప్రజాస్వామ్య విలువలపైన నేరుగా దాడులు చేస్తున్నవే అని అన్నారు.దేశప్రజాస్వామ్యవ్యవస్థను బలహీనపర్చే ఈ ధోరణి,న్యాయవ్యవస్థ స్వతంత్రతకు తీవ్రమైన ప్రమాదం అని అన్నారు.జస్టిస్ గవాయ్ ఎల్లప్పుడూరాజ్యాంగస్ఫూర్తినినిలబెట్టేవిధంగా తీర్పులు ఇచ్చారని,ఆయనపై జరుగుతున్న ఈ దుష్ప్రచారం,దళిత సమాజ ప్రతినిధులను భయపెట్టే ప్రయత్నం,న్యాయ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు లోను చేయించే కుట్రగా తాము భావిస్తున్నామన్నారు.తక్షణమే సుప్రీంకోర్టు న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దాడికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ,ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ పూర్తి బాధ్యత వహించాలన్నారు.దేశ ప్రజల మెదడులో విద్వేషాలను నింపుతున్న ఆర్ఎస్ఎస్ విష సంస్కృతి వల్లే ఈ భౌతిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు.



# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గౌస్ కుటుంబాన్ని పరామర్శించిన

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి**

**రాయపర్తి అక్టోబర్ 8 ప్రజా జ్యోతిః**

వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రము లోపేద కుటుంబానికి చెందిన ఏం డి.గౌస్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందగా సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సార్ అర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల కేంద్రంలో గౌస్ పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతినీ తెలియచేసినారు. ఈ పరామర్శలో ఆయన వెంట రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,తాజా మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, తాజా మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పార్టీ ముఖ్య నాయకులు చిన్నల ఉప్పలయ్య, ఎండీ అక్బర్, పోగులకొండ వేణు, మైస వెంకటేశం,ఫౌండేషన్ కో ఆర్డినేటర్ ఉబ్బని సింహాద్రి, పార్టీ నాయకులు ఎర్రబోయిన సంపత్, పెద్దగోని జీవన్, ఎండీ యకూబ్, ఎండీ ఖాజా, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు



**వెంకటాపురం,అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ 22 నెలల క్రితం మాయ మాటలు చెప్పి అంతులేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఎలా మోసం చేశారు అనేది కళ్లకు కట్టినట్టుగా కార్డుపై ముద్రించి బుధవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు.అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డును వెంకటాపురం మండల కేంద్రంలో గడపగడపకు తిరిగి పంచుతూ ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంప రాంబాబు మాట్లాడుతూ..నాలుగు ఎకరాల రైతులకు రైతు భరోసా కింద ఎంత బాకీ పడింది?మహిళలకు నెలకు రూ.2,500 చొప్పున ఎంతవుతుంది? చేయూత ఎంత చెల్లించాల్సి ఉంది? దివ్యాంగులకు నెలకు రూ.6 వేల చొప్పున చెల్లిస్తే ఎంతవుతుంది?కల్యాణలక్ష్మి,షాదీముబారక్తోపాటు తులం బంగారం,విద్యా భరోసా కార్డుకు ఎంత?కౌలు రైతులకు చెల్లించాల్సిన మొత్తం ఎంత?రైతు కూలీలకు ఇప్పటి వరకు ఎంతైంది?వంటి వివరాలను ప్రజలకు తెలియజేస్తామని అన్నారు.బీఆర్ఎస్పంపిణీచేసేబాకీకార్డునురైతులు,మహిళలు,వృద్ధులు,పింఛన్‌దారుల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి దర్ర దామోదర్,సీనియర్నాయకులువేల్పూరిలక్ష్మీనారాయణ,చిడెంరవి కుమార్,గుముడుంబాశ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర శివాజీ యాదవ్,యూత్ అధ్యక్షులు కొండపర్తి నాని,శాంత మూర్తి యాదవ్,యువనాయకులుగడ్డంవివేక్,మాజీవార్డుసభ్యులుకిరణ్,వేల్పూరిరవి,కన్నారెడ్డి,ఆదినారాయణ,మాజీ మహిళా అధ్యక్షురాలు జానకమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైమ్9 న్యూస్ ఛానల్ కు జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ అభినందనలు



**జనగామ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** అశేష ప్రేక్షకాధరణ చూరగోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ప్రైమ్9 న్యూస్ ఛానల్ కు జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ అభినందనలు తెలియజేశారు. ప్రజల అపూర్వ ఆధారణతో ప్రైమ్ 9 న్యూస్ 3 మిలియన్ సబ్ స్క్రైబ్ పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ కార్యాలయంలో అయన కేక్ కట్ చేసి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ మార్కెట్ చైర్మెన్ శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రైమ్ 9 న్యూస్ యాజమాన్యానికి ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. వాస్తవాలను ప్రజల ముందుంచడంలో ముందడుగు వేయాలని నిజాలను నిర్భయంగా విలువలతో కూడిన వార్తలను ప్రసారం చేస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మీడియా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

**–జిల్లాస్థాయి అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం-అవగాహన ఉంటే చాలు సమాచారం ఇవ్వడం సులవు**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత, జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో రూపొందించిన సమాచార హక్కు (ఆర్. టి. ఐ) చట్టం, 2005 పైన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులందరు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. అక్టోబర్ 5 నుండి 12 వరకు గ్రామ, మండల, జిల్లా స్థాయి లో నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాలలో భాగం గా బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా పౌరులకు సాధికారత కలిగిందని అధికారులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునే హక్కు పౌరులకు లభించిందన్నారు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకతను తీసుకురావడం, ప్రభుత్వ అధికారులు తమ చర్యలకు జవాబుదారీగా ఉండేలా చేసిన ఈ చట్టం పట్ల అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉన్నప్పుడే దరఖాస్తు దారుడు కోరిన సమాచారాన్ని సరైన విధంగా, నిర్ణీత గడువులో ఇవ్వగలుగుతారన్నారు. ఆర్.టి.ఐ కి సంబందించిన దరఖాస్తు లని పరిష్కరించడంలో ఇప్పటివరకు అన్ని శాఖల అధికారులు బాగా పని చేయడం వల్ల జిల్లా ముందజ లో ఉందన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క అప్లికేషన్ పెండింగ్ లో లేదని ముున్ముందు కూడా ఇలాగే ఎప్పటికప్పుడు ఆర్టిఐ అప్లికేషన్ లను త్వరగా పరిష్కరించాలన్నారు ఈసందర్భంగా జిల్లా, మండల స్థాయి అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పౌర సమాచార అధికారి, సహాయ పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అధికారులు ఈ చట్టం లో పొందుపరిచిన ప్రతి అంశం పైన అవగాహన ఉంటే ప్రతీ దరఖాస్తుకి సమాధానాన్ని ఇవ్వడం సులభమన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు వారి క్రింది స్థాయి సిబ్బంది కి చట్టం మీద అవగాహన కలిగించే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ బెన్న లోమ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆర్టిఐ జిల్లా నోడల్ అధికారి సుహాసిని, ఆర్డీవో గోపీ రామ్, జెడ్పి సీఈవో మాధురి షా, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లా అభివృద్ధి రమణారెడ్డి ఘనత

**-స్థానిక ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభంజనం ఖాయం-రమణారెడ్డి విమర్శించే స్థాయి నీదా**

**-మరోసారి నోరు జారితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి**

**-రేగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల సమావేశం**

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 8:** భూపాలపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత గండ్ర వెంకటరమణారెడ్డి ది అని మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు హింగె మహేందర్ విమర్శించారు.రేగొండ మండల కేంద్రంలో బుదవారం బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హింగె మహేందర్ మాట్లాడుతూ బుగులోని జాతర లో ఆలయానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు మంజూరు చేయగా అటవీ అనుమతులు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదన్నారు.జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మించి చికిత్స కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా సొంత ఖర్చుతో ఉచిత భోజనం సమకూర్చిన గొప్ప మనసు కలిగిన రమణారెడ్డి ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు.మా నాయకుడు మాకు సంస్కారం నేర్పించారు కాబట్టి మీలాగా ఏకవచనం తో సంబోదించ లేకపోతున్నామని అన్నారు.మేము ప్రభుత్వం మరచిన హామీలను సహేతుకంగా విమర్శిస్తూ,స్థానిక



సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ ప్రభంజనం ఖాయమని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని గండ్ర వెంకట రమణారెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, బీఆర్ఎస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి,నాయకులుపసులరత్నాకర్,తడక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భాగిర్తిపేట గ్రామ గౌడ సంఘం నూతన అధ్యక్షుడిగా మెరుగు బాపన్న

**గౌడ సంఘం ఉపాధ్యక్షుడుగా ఆకుల శ్రీనివాస్**

**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 8:** జయశంకర్‌భూపాలపల్లిజిల్లా రేగొండమండలంలోని భాగిర్తిపేట గ్రామగౌడసంఘంనూతనకమిటీబుధవారం ఎన్నికైంది.భాగిర్తిపేట గ్రామంలోనిఎల్లమ్మగుడిప్రాంగణంలోగౌడకులస్తులుసమావేశమైన నూతనకమిటీనిఎన్నుకున్నారు.నూతనఅధ్యక్షుడుగామెరుగుబాపన్న, ఉపాధ్యక్షుడుగాఆకులశ్రీనివాస్,కార్యదర్శిగాబొనగాని తిరుపతి,కార్యవర్గ సభ్యులుగా శ్రీపతి భిక్షపతి (చిన్న),మాటూరి తిరుపతి, బుర్ర రవి, శ్రీపతి రాజు, శ్రీపతి సదయ్య, శ్రీపతి మొగిలి.ఈ సందర్భంగా గౌడ కులస్తుల ఐక్యత, అభివృద్ధి, సామాజిక సేవ దిశగా కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ సమావేశంలో గౌడ కులస్తులు,గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# ఆహార పరిశుభ్రత ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**-హోటళ్ల యజమానులను హెచ్చరించిన ఫుడ్ సేఫ్టీ అధికారి సునీల్ కుమార్**




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** ఆహార పరిశుభ్రతను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి సునీల్ కుమార్ హోటల్ యజమానులను హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఆహార పరిరక్షణ విభాగం అధికారులు మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న వివిధ రకాల హోటళ్ల పైన ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఆహార పరిశుభ్రతను ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించారు. ఆహార పరిశుభ్రత ను ఉల్లంఘించితే కఠిన చర్యలు తీసుకుంటామని, హోటళ్ల యజమానులను ఫుడ్ సేఫ్టీ అధికారి సునీల్ కుమార్ హెచ్చరించారు. హోటళ్ల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిర్వహణ సిబ్బందికి క్యాప్స్, డ్రెస్ కోడ్ ఉండాలని, హ్యాండ్ గ్లౌసెస్ వాడాలని సూచించారు. ఈ సందర్భంగా 12ఫాస్ట్ ఫుడ్ సెంటర్ లు, హోటల్ లను తనిఖీ చేసి 13వేల రూపాయలు జరిమానాలు విధించారు. ఈ తనిఖీలో జిల్లా ఆహార పరిరక్షణ అధికారి తో పాటు మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ పులి శేఖర్, సానిటరీ జవాన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి ని పరామర్శించిన కాంగ్రెస్‌నాయకులు



**చెన్నారావుపేట అక్టోబర్ 8 ( ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే దొంతి ని చెన్నారావుపేట కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు..నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తల్లి కాంతమ్మ ఇటీవల మరణించగా మండల కాంగ్రెస్ నాయకులు ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోరె కుమార స్వామి బొంత శ్రీను ప్రతాప్ రెడ్డి మారెల్లి కుమార స్వామి కుండే సదా శివుడు తదితరులు పాల్గొన్నారు.

# పార మెడికల్ డిప్లమా కోర్సు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర పారామెడికల్ బోర్డు 2025 -26 విద్యా సంవత్సరానికి గాను రెండు సంవత్సరముల పారామెడికల్ డిప్లమా కోర్స్ ప్రవేశాల కొరకు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ నాగమణి బుధవారం తెలిపారు. జనగామ ప్రభుత్వ వైద్య కళాశాలలో డిప్లమా ఇన్ మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్ కోర్స్ (డి.ఎం.ఐ.టి.), డిప్లమా ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ కోర్స్ (డి. ఓ. ఏ.) కోర్సులకు ఇంటర్ లో బైపిసి ఎంపీసీ చదివిన విద్యార్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నా మన్నారు. ఒకవేళ బైపిసి, ఎంపీసీ విద్యార్థులు లేనియెడల ఇంటర్ విద్య గల ఇతర సమాన అర్హత గల కోర్సు చేసిన వారి నుండి కూడా దరఖాస్తులను కోరుతున్నామన్నారు. దరఖాస్తు చేసుకునేవారుపారమెడికల్‌వెబ్సైట్%షఃష్.స్త్రజూఎ్‌.వశ్రీఖఅస్త్రుఃఖు.స్త్రశీ ఱ.అఅ%. ద్వారా ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

# అత్యవసర సేవలకు ముందుండాలి

**- జిల్లా మేనేజర్ రాజు నాయక్**



**మహాముత్తారం,అక్టోబర్ 8.** ప్రజాజ్యోతిఃమండల కేంద్రంలో ఉన్నటువంటి అత్యవసర సేవల 108 అంబులెన్స్ ను భూపాలపల్లి జిల్లా మేనేజర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు.అందులో ఉన్నటువంటి రికార్డ్స్ ని మరియు మెడికల్ స్టాక్ వెహికల్ కండిషన్ పరిశీలించారు.అత్యవసర సేవల కొరకు మెడిసిన్స్ ఎల్లపుడూ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులకు ఎలా ట్రీట్మెంట్ ఇవ్వాలో సిబ్బందికి సూచనలు చేశారు. అత్యవసర సేవల కోసం వచ్చే కాల్స్ కు సకాలంలో స్పందించి అందుబాటులో ఉన్న హాస్పిటల్ కి తొందరగా చేర్చాలని సూచించారు.

# రాయపర్తి మండల ఎంపీటీసీ/ జెడ్పిటిసి నామినేషన్ల స్వీకరణ షెడ్యూల్ విడుదల

**-ఎంపీడీవో జి .కిషన్**

**రాయపర్తి అక్టోబర్ 8 ప్రజా జ్యోతిః** నేటి నుండి రాయపర్తి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం లో రెండవ సాధారణ ఎన్నికలు 2025 జడ్పిటిసి/ఎంపీటీసీ ఎన్నికలు మొదటి విడతలో భాగంగా ఎంపీటీసీల నామినేషన్లు ప్రజా పరిషత్ కార్యాలయంలో స్వీకరించబడును అని మండల పరిషత్ అభివృద్ధి జి . కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 16 ఎంపీటీసీ స్థానాలు 1 జెడ్పిటిసి స్థానానికి నామినేషన్ ల స్వీకరణ కేంద్రాన్ని మండల ప్రజా పరిషత్ లో ఏర్పాటు చేయనైనది అని అన్నారు.

# మండలంలో జోరుగా లిక్కర్ దందా

- వైన్స్ యజమానుల కాసుల కక్కుర్తి-అటోలలో హెూమ్ డెలివరీ - బేల్ట్ షాపుల్లో ఫూల్... లోడ్...అధిక ధరతో అక్రమార్జన
- అధికారుల అండదండలతో మూడు పూలు ఆరు కాయలుగా బెల్ట్ షాపుల్లో జోరుగా దందా
- ముడుపులు వసూలు చేయడానికి ప్రత్యేకం ఆ డ్రైవర్
- వృద్ధుల పై నామ మాత్రపు బైండోవర్ కేసులు







**పర్వతగిరి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** అధికారుల అలసత్వాన్ని అదునుగా చేసుకున్న వైన్ షాప్ యజమానులు పది నుండి ఇరువై రూపాయలు అదనంగా బెల్ట్ షాపులకు విక్రయించడంతో వారు మరో 20 రూపాయలు అదనంగా తీసుకుని ప్రజలకు అంటగడుతున్నారు. ప్రొఫెషనల్ ఎక్సైజ్ అధికారుల పర్యవేక్షణ మండల వ్యాప్తంగా పూర్తిగా కొరవడిందని స్థానికులు అంటున్నారు. మామూళ్ల మత్తులో అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం పెద్ద ఎత్తున చర్చకు దారి తీస్తుంది. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న కానీ ఎలాంటి తనిఖీలు నిర్వహించకపోవడం బెల్ట్ షాపులపై దాడులు చేయకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనంగా కనిపిస్తుంది. మండల వ్యాప్తంగా గుడుంబా అమ్ముతూ కోన్ని వైన్స్ షాపుల్లో మద్యం కల్తీ జరుగుతున్నట్లు ఎన్నో ఆరోపణలు ఉన్నా కానీ ఏరోజు ప్రత్యేక తనిఖీలు జరిపి కల్తి మాధ్యాన్ని స్వాధీనం చేసుకున్న దాఖలాలు లేవని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులపై చాలానే ఆరోపణలు ఉన్నాయి. బెల్ట్ షాపులకు లక్షలలో మద్యాన్ని ఇస్తూ వేళల్లో లాభాన్ని వైన్ షాప్ యజమానులు పొందుతున్నారని అందరికి తెలిసిన యదార్థమే.. ఎక్సైజ్ పాలసీ ప్రకారం బెల్ట్ షాపుల నిర్వహణకు ఎలాంటి అనుమతులు లేకుండానే సిండికేట్ గా మారి వైన్స్ యజమానులుప్రజా సోమ్ము అక్రమంగా కూడగట్టుకుంటున్నారు. అందులో అధికారులకు ముడుపులు ముట్టజేబుతు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటలాడుతున్నారని, ఉదయాన్నే ఐదు గంటల నుండి రాత్రి 12 గంటల వరకు కొన్ని మండలాల్లో తెల్లవార్లు మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. ఉదయాన్నే బెల్ట్ షాపులు తీయడంతో మద్యానికి బానిసై తాగి పనులకు వెళ్ళకుండా కుటుంబాలు ఆర్థిక వ్యవస్థలు వెనుకబడుతున్నాయని స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు.ఆరోగ్యపరంగా ఇంటిపెద్దను కోల్పోతే ఆ కుటుంబం వీధిపాలు ఆయన దాఖలను చాలానే చూస్తున్నాం. వర్ధన్నపేట నియోజకవర్గ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కు సంబంధించిన డ్రైవర్ వైన్ షాపులు బెల్ట్ షాప్ ల వద్ద అధికారుల పేర్లు చెబుతూ నెలవారి మామూలు వసూలు చేస్తున్నారని గతంలో ఎన్నిసార్లు పత్రికా ముఖంగా వార్తలు వచ్చిన కానీ నెలవారు మామూలుగా వసూళ్ల దందా ఆగడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపులపై దాడులు చేసి అసరుకూ అమ్మి అక్రమ సంపాదనకు తెగబడ్డ వైన్ షాప్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుడుంబా తయారీ మరియు కల్తీ మద్యం పై కూడా తమదైన కోణంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంపిల్స్ సేకరించి కల్తీ మద్యాన్ని గుర్తించాలని స్థానికులు కోరుతున్నారు.

**నామమాత్రపు బైండోవర్ కేసులు:** మండలంలోని పలు గ్రామాలకుచెందిన నలుగురు గుడుంబా విక్రయదారులను (వృద్ధులను)మంగళవారం ఎక్సైజ్ అధికారులు పర్వతగిరి తహసీల్దార్ వెంకటస్వామి ఎదుట బైండోవర్ చేశారు. కానీ గుడుంబా తయారీ భట్టిలను గుడుంబాకు ఉపయోగించే బెల్లం పట్టికా రవాణాను మరియు తండాల్లో తయారు చేసిన గుడుంబాను గ్రామాల్లోకి రానివ్వకుండా నివారించలేకపోతున్నారు. వారి కళ్ళముందే ఆటోల నిండా వైన్ షాపుల నుండి బెల్ట్ షాపులకు మద్యం రవాణా జరుగుతుంటే పట్టించుకోకుండా వెళ్లిన దాఖలు చాలానే ఉన్నాయని స్థానికులు అంటున్నారు.

**స్పందించని ఎక్సైజ్ అధికారులు:** పర్వతగిరి మండలంలో జరుగుతున్నటువంటి వైన్ షాపులు నుండి బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్నారని కథనంపై వివరణ కోరడానికి చరవానిలో ఎక్స్చేంజ్ అధికారులను సంప్రదించగా స్పందించడం లేదు..




## స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వముగా వ్యవహారించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**పాలకుర్తి అక్టోబర్ 08/ ప్రజా జ్యోతి/** పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదారులు ప్రజల పట్ల పోలీస్ సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ అధికారుల కు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీలో భాగంగా స్టేషన్ కు సంబం ధించిన రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం ఉన్న కేసులను, పేరేడ్ గ్రౌండ్, కిట్టు ఆర్టికల్స్ పరిసరాలను పరిశీలించి మొక్కలు నాటిన అనంతరం కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది స్టేషన్ కు వచ్చే ప్రజలకు నమ్మకాన్ని కలిగించాలని, ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీగా నిబద్ధతతో విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలకు తక్షణం స్పందించి మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులను తీసుకోవాలని తెలిపారు. శాఖపరమైన సమస్యలను తెలుసుకొని స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వేస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఏసిపి నరసయ్య, సీఐ జానకిరామ్, ఎస్సై పవన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదామును పరిశీలించిన కలెక్టర్

**జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్**




**జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జనగాం సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరెట్ ఏ.ఓ శ్రీకాంత్, జనగాం తహసీల్దార్ హుస్సేన్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సిరికొండ పరామర్శ



**శాయంపేట అక్టోబర్ 8 ప్రజా జ్యోతి :** మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ షానం పరమేష్ తండ్రి షానం శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి సభాపతి ప్రస్తుత ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి బుధవారం మృతుడి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూల మాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని వేడుకున్నారు.వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం రవీందర్ మాజీ ఎంపిటిసి బగ్గి రమేష్, సమ్మిరెడ్డి, అశోక్, విజయ్, సారన్న, యూత్ నాయకులు బెరుగు రాకేష్, కొత్తగట్టు సాయి, విజయ్ పాల్గొన్నారు.

## గ్రామాలలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ



**శాయంపేటఅక్టోబర్ 8ప్రజాజ్యోతి:** మండలంలోని కొప్పుల, తహరాపూర్,గ్రామాలలో బుధవారం గండ్ర దంపతుల ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ ఇస్తానన్న హామీలను ఇప్పటివరకు ఇవ్వలేదంటూ ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.రైతులకి ఇస్తామన్న రైతుబంధు ఇవ్వలేదు, రైతు ఋణమాఫీ చేయలేదు,మహిళలకు 2500 ఇవ్వలేదు, వృద్ధులకు, వితంతువులకి, వికలాంగులకి పెన్షన్స్ పెంచలేదు, కళ్యాణలక్ష్మీ లక్ష రూపాయలు కేసీఆర్ ఇస్తే తులం బంగారం ఇస్తామని ప్రజలకు ఆశ పెట్టించి ఇప్పటివరకు కూడా ఇవ్వలేదని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటేయ్యండి అంటూ వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇదిగో మా బాకీ కార్డు, మాకు రావాల్సిన బాకీ ఇవ్వండి అంటూ కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పుల బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు మేకల వెంకన్న మాజీ ఎంపిటిసి మేకల శ్రీనివాస్,రమేష్, తిరుపతి, శంకర్,మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, రాజయ్య, విజయ్, రాజిరెడ్డి, ప్రశాంత్, నాగార్జున, రవి, శంకర్, విష్ణు, అనిల్, ఆనందం, రాజు, రమేష్, తహరాపూర్ మాజీ ఎంపీటీసీ గొట్టిముక్కల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొమ్ముల మల్లయ్య, విజయ్ కుమార్, రాకేష్,భరత్, శివ,సంతోష్, ఐలయ్య,కొండాల్ రెడ్డి,సతీష్, మొగిలి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## బండి కాంతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన

**బిజెపి జిల్లా అధ్యక్షులు నిషిధర్ రెడ్డి**



**రేగొండ ప్రజాజ్యోతి అక్టోబర్ 8:** రేగొండ మండల కేంద్రానికి చెందిన బండి కాంతమ్మ గారు అనారోగ్య కారణాలతో ఈరోజు అకాల మరణం చెందగా వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి.వారి వెంట జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు,జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్ ,మండల ఉపాధ్యక్షులు ఎర్రబాటి శివకృష్ణ,నేరెళ్ల శంకర్,మ్యాకల రవీందర్ తదితరులు ఉన్నారు.

# సమన్వయంతో ముందుకు సాగుదాం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




**హనుమకొండ జిల్లా ప్రతినిధి 08 ప్రజా జ్యోతి:** ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీసులు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు సమన్వయంతో పని చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.వరంగల్ ట్రై సిటీ పరిధిలో రోజు రోజుకి వాహనాల సంఖ్య పెరిగి పోతువుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్, వరంగల్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి ఆధ్వర్యంలో ట్రాఫిక్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నగరంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు, రోడ్ల ఆక్రమణలు, ప్రధాన రోడ్ల మార్గంలో వాహనదారులకు ప్రమాదకంగా మారిన గుంతల మరమ్మత్తులు, వడ్డేపల్లి, కాళోజి సెంటర్, తెలంగాణ జంక్షన్, మడికొండ చౌరస్తాతోపాటు మరో రెండు ప్రాంతాల్లో నూతనంగా ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ప్రధాన రోడ్లపై వ్యాపార సైన్ బోర్డుల తొలగింపు, వ్యాపార సముదాయాల్లోని సెల్లార్లల్లో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేసే విధంగా తగిన చర్యలు తీసుకొవాలని, ముఖ్యంగా ప్రధాన రోడ్డు మార్గంలోని డివైడర్ల ఎత్తును పెంచాలని, అలాగే రోడ్లపై వినియోగంలో లేని కరెంటు, టెలిఫోన్ స్తంభాలను తొలగించడం, వర్షాకాలంలో వరదనీరు రోడ్లపై నిలిచి వాహన రాక పోకలకు ఇబ్బందులు కలిగే ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా పోయేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. ట్రాఫిక్ అధికారుల సూచనలపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీస్, మున్సిపల్ అధికారులు కలసి పని చేయాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాల నివారణకై గుంతలు పడిన ప్రాంతాలతో పాటు డివైడర్ల ఎత్తున పెంపు ప్రాంతాలకు సంబంధించి పూర్తి వివరాలు ట్రాఫిక్ అధికారులు అందజేయాలని, ముఖ్యంగా ట్రై సిటీలో పార్కింగ్ స్థలాలను గుర్తించేందుకు పోలీస్, మున్సిపల్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పార్కింగ్ కు అనువైన ప్రాంతాల గుర్తింపు, రోడ్లపై ఆక్రమణల తొలగింపుపై మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించడానికి పోలీస్, మున్సిపల్ శాఖల సంయుక్త సమన్వయం అత్యంత అవసరమని అన్నారు. ఇరు శాఖలు కలసి పనిచేస్తేనే నగర ట్రాఫిక్ సాఫీగా సాగి రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని సీపీ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయ, ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత తో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ వేయడానికి శుభ ముహూర్తాలు



**ఎల్కతుర్తి అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల సేకరణ కార్యక్రమం అక్టోబర్ 9 నుండి ప్రారంభం కానుంది. ఈ నామినేషన్ కార్యక్రమానికి సంబంధించిన శుభ ముహూర్తాలను కాలా జ్యోతిష్యాలయం ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామ జ్యోతిష్యులు సదానిరంజన్ సిద్ధాంతి ప్రకటించారు. సిద్ధాంతి తెలిపిన వివరాల ప్రకారంఅక్టోబర్ 9న ఉదయం 9:30 నుండి 10:30 గంటల వరకు, అలాగే సాయంత్రం 3:40 నుండి 4:20 గంటల వరకు నామినేషన్ వేయడానికి శుభసమయంగా సూచించారు.అక్టోబర్ 10 (శుక్రవారం) నామినేషన్ వేయడం పూర్తిగా అనుకూలం కాదని తెలిపారు.అక్టోబర్ 11న ఉదయం 10:10 నుండి 10:55 గంటల వరకు శుభముహూర్తం ఉండనున్నది.అలాగే ఈ సంవత్సరంలో రాజకీయ యోగ్యత విషయంలో మేష, వృషభ, మిథున, కర్కాటక, కన్య, తుల, ధనుస్సు రాశుల వారికి రాజకీయంగా అనుకూలమైన గ్రహస్థితులు ఉన్నాయని తెలిపారు.మరోవైపు సింహ, వృశ్చిక, మకర, మీన రాశుల వారికి రాజకీయ యోగ్యత కొంత ప్రతికూలంగా ఉన్నట్లు గ్రహచారాలు సూచిస్తున్నాయని అన్నారు.శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి,కాలజ్యోతిష్యాలయం,శ్రీపశుపతినాథ్ దేవస్థానం ,వల్లభాపురం ఈ వివరాలను తెలియచేశారు.

# ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్ వెల్ బీయింగ్ పై అవగాహన



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలోని ములుగు ప్రభుత్వ హైస్కూల్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మెంటల్ హెల్త్ వెల్ బీయింగ్ అవేర్నెస్ ప్రోగ్రాం విద్యార్థినీ విద్యార్థులకు డాక్టర్ ఎం.రాజా(పిల్లల వైద్య నిపుణుడు)ములుగు వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ చే అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ రాజా మాట్లాడుతూ..విద్యార్థిని విద్యార్థులు తమకు ఎలాంటి బాధ కలిగిన ఎటువంటి విషయాలైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,మిత్రులతో పంచుకోవాలని అన్నారు. సరైన ఆహార అలవాట్లు నియమాలు పాటించి శారీరక వ్యాయామాలు,యోగ చేయడం వల్ల మానసిక వ్యాధులకు దూరంగా ఉంటారని తల్లిదండ్రులు మిత్రులతో స్నేహపూర్వకంగా ఉండాలని తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి చెడు అలవాటులకు లోను కాకుండా మీ కెరీర్ పై దృష్టిపెట్టి భవిష్యత్తులో మంచి ప్రయోజకులు కావాలని అన్నారు.విద్యార్థిని విద్యార్థులకు వీడియో ద్వారా హెల్త్ వెల్ బీయింగ్ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్కూల్ హెడ్ మాస్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థినీ విద్యార్థులకు హెల్త్ అవేర్ నెస్ కల్పించినందుకు డాక్టర్ ఏ. రాజా ములుగు లయన్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు ప్రభుత్వ హైస్కూల్ ములుగు బాయ్స్ హై స్కూల్ ఉపాధ్యాయులు,ములుగు లయన్స్ క్లబ్ సెక్రటరీ లయన్ చుంచు రమేష్,ట్రెజరర్ లయన్ ఆడెపు రాజు,లయన్ సోమ నర్సయ్య,ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీయండి




**శాయంపేట అక్టోబర్ 8 ప్రజా జ్యోతి:** స్థానిక ఎన్నికలలో ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసుల ప్రవీణ్ అన్నారు. బుధవారం మండలంలోని పత్తిపాక గ్రామ బీఆర్ఎస్ నాయకులు వాడ, వాడల తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల పాలనలో తెలంగాణ ప్రజలకు 6 గ్యారెంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. త్వరలో జరిగే స్థానిక ఎన్నికల్లో ఓటు అడగడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను గట్టిగా నిలదీయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యామ్ సుందర్ రెడ్డి, నారాయణరెడ్డి, సమ్మిరెడ్డి,తుడుం వెంకటేష్, ఆదిరెడ్డి, తిరుపతి రెడ్డి, గజ్జి రమేష్, సుభాష్, సాంబ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై దాడిని ఖండిస్తున్నాం

## - ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**



భారత దేశ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడి మన న్యాయ వ్యవస్థ గౌరవంపై మన రాజ్యాంగ స్ఫూర్తిపై జరిగిన దాడి అని,అలాంటి ద్వేషానికి మన దేశంలో స్థానం లేదని దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రధాన న్యాయమూర్తి సిజెఐ జస్టిస్ బిఆర్ గవాయ్ పై కోర్టు ఆవరణలోనే చెప్పులు విసిరి వేసిన రాకేష్ కిషోర్ ను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రజా సేన వ్యవస్థాపకుడు రమేష్ వర్మ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ప్రజాసేన వ్యవస్థాపకుడు బొమ్మకంటి రమేష్ వర్మ మాట్లాడుతూ.. ఈదాడి భారత రాజ్యాంగంపై ప్రజాస్వామ్యంపై దాడిగా చూడడం జరుగుతున్నదని అన్నారు.ఈదాడి ప్రజా స్వామ్యంపై భారత రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని రమేష్ వర్మ అన్నారు.రాకేష్ కిషోర్ ప్రతి భారతీయుడు ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. సమాజంలో ఇలాంటి సంఘటనలు జరిగితే సహించేది లేదని రమేష్ వర్మ స్పష్టం చేశారు.సుప్రీంకోర్టు సిజెఐ మౌనం వెనక నిజాయితీ ఉందని,సుప్రీంకోర్టు సీ జేఐ మీద జరిగిన దాడిని ఖండిస్తున్నామని, దళితులపైనే కాదు దళితుల ఆత్మ గౌరవంపైన దాడి జరిగిందని,చట్టాల గురించి తెలిసిన న్యాయవాదే ఇంతకు బరి తెగిస్తే దేనికి సంకేతమని, దేశంలో న్యాయస్థానం దెబ్బతింటుందని,సామాన్య ప్రజలను కులం మతం పేరున పొట్టన పెట్టుకున్నారు.దేశం ఎవరి సొత్తు కాదని,140 కోట్ల మంది ప్రజలది ప్రభుత్వాల బలం చూసుకుని విర్రవీగితే చట్టం ఎవరి చుట్టం కాదని అన్నారు.తప్పుచేసిన వారికి శిక్ష పడాలని ఈ సందర్భంగా రమేష్ వర్మ పేర్కొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాట్లు


**మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ సజావుగా జారీ చేయాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్**

**రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని**




**హనుమకొండ, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు పటిష్ట ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్ లతో బుధవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ,అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబర్ 9న ఉదయం 10.30 గంటల వరకు విడుదల చేయాలని అన్నారు.నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు ఎంపీటీసీ జడ్పిటిసి పరిధిలోని ఓటరు జాబితా వివరాలను ప్రచురించాలని అన్నారు . అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరించాలని అన్నారు.ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు సంబంధిత రిటర్నింగ్ అధికారులు వద్ద నామినేషన్ దాఖలు చేసేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద పూర్తి స్థాయి బందోబస్తు కల్పించాలని అన్నారు. నామినేషన్ల పరిశీలన నవంబర్ 12 న సాయంత్రం 5 గంటల వరకు పూర్తి చేసి చెల్లుబాటైనా నామినేటెడ్ అభ్యర్థుల జాబితాను ప్రకటించాలని అన్నారు.అభ్యర్థుల జాబితా పై అప్పీళ్ళ కోసం నవంబర్ 13 సాయంత్రం 5 గంటల వరకు గడువు ఉంటుందని, నవంబర్ 14 నాడు అపీళ్ళ పరిష్కరించాలని, నామినేషన్ల ఉపసంహరణకు నవంబర్ 15 మధ్యాహ్నం మూడు గంటల వరకు గడువు ఉంటుందని, అదే రోజు పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయాలని అన్నారు .నామినేషన్ల స్వీకరణ, పరిశీలన,అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా అవసరమైన మార్గదర్శకాల జిల్లా ఎన్నికల అధికారులు జారీ చేయాలని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి హాజరయ్యారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ జిల్లాకు సంబంధించి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణ గురించిన వివరాలు వెల్లడిస్తూ జిల్లాలో మొదటి విడతలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల స్వీకరణకు అన్నీ ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జిల్లాలో మొదటి విడతలో ఆరు మండలాల్లో ఆరు జడ్పిటిసి స్థానాలకు, 67 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగేవిధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలియజేయగా రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని స్పందిస్తూ నామినేషన్ల స్వీకరణ, బందోబస్త్, తదితర అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి ప్రశాంతంగా సాగేవిధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జడ్పీ సీఈవో రవి, ఎంసీసీ నోడల్ అధికారి ఆత్మారామ్, తదితరులు పాల్గొన్నారు.




## జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలపై సమీక్షించారు.భూపాలపల్లి జిల్లా ఐడిఓసి కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పి నవీన్ కుమార్, డిపిఓ శ్రీమతి శ్రీలత, డిపిఆర్వో శ్రీనివాస్, సీపీఓ బాబురావు తదితర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.జిల్లాలో 6 జడ్పిటిసి మరియు 58 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలోనే జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఎంపిటిసి ఎన్నికల కోసం 19 రిటర్నింగ్ అధికారులను, జడ్పిటిసి ఎన్నికల కోసం 6 రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు.నామినేషన్ల స్వీకరణ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నట్లు సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ స్పష్టం చేశారు.





## ఎల్కతుర్తి బస్టాండ్ ఆవరణంలో

# మరుగుదొడ్ల దయానియా స్థితి

**ప్రయాణికుల తీవ్ర ఆవేదన**

**శుభ్రత పర్యవేక్షణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలి**

**తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**




**ఎల్కతుర్తి అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ప్రధాన బస్టాండ్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ మరుగుదొడ్లు (టాయిలెట్) దయనీయ స్థితిలో ఉందని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలు ఈ బస్టాండ్ ద్వారా ప్రయాణం చేస్తున్నప్పటికీ, వారికి ఉపయోగపడే ప్రాథమిక వసతులు లేకపోవడం బాధాకరమని స్థానికులు చెబుతున్నారు.శుభ్రత లేకపోవడం, మురుగు నీరు పేరుకుపోవడం, చెడుపు వాసన వ్యాప్తి కావడంతో ఆ ప్రాంతం దగ్గరికి వెళ్లడం కూడా కష్టంగా మారింది. పక్కనే టీ దుకాణాలు, చిన్న వ్యాపారులు ఉన్నందున వారికి కూడా ఈ దుర్వాసనతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాడైనతలుపులు నీటిసరఫరా నిలిచిపోవడం: మూత్రశాలలో ఉన్న తలుపులు పాడైపోయి మూసుకోలేని స్థితిలో ఉన్నాయి. లోపల నీటి సరఫరా సరిగా లేకపోవడంతో శుభ్రతకు అవకాశం లేకుండా పోయింది. పైగా కొంతమంది నిర్లక్ష్యంగా గోడలపై అసభ్యకరమైన పదజాలం రాయడం, గోడలపై గుమ్మడించడం వంటి చర్యలతో మరింత దారుణంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహిళల విభాగం పూర్తిగా పనికిరాని స్థితి మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు కూడా పూర్తిగా పనికిరానివిగా మారాయి. తలుపులు పాడవడం, శుభ్రత లేకపోవడం వలన చాలా మంది మహిళలు బయటికి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారు.మేము బస్టాండ్‌లో ప్రయాణానికి వస్తే అత్యవసరంగా ఉపయోగించుకునే సౌకర్యం కూడా లేదు. అధికారులు దీన్ని చూడరా?” అని మహిళా ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.స్థానికులు ప్రజలు ప్రయాణికులు మాట్లాడుతూ.ప్రతిరోజూ వందల మంది ఈ బస్టాండ్‌కి వస్తారు. ఇంత పెద్ద ప్రదేశంలో ఉన్న టాయిలెట్ ఇలా ఉండడం సిగ్గుచేటు. మున్సిపల్ అధికారులు కనీసం వారానికి ఒకసారి అయినా శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలి” అని తెలిపారు.అధికారుల నిర్లక్ష్యం ప్రజల పునరావృత విజ్ఞప్తులున్నప్పటికీ, సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడం విచారకరమని పలువురు అభిప్రాయపడ్డారు. బస్టాండ్‌లోని పర్యావరణం పరిశుభ్రంగా ఉండేందుకు క్రమంతప్పకుండా శుభ్రతాపనులు చేయాలనివారు కోరుతున్నారు.ఎల్కతుర్తి ప్రజలు, ప్రయాణికులు కలిసి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ు బస్టాండ్ పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపి, మరుగుదొడ్ల సదుపాయాలను పునరుద్ధరించా లని. ప్రజా వసతులు సక్రమంగా ఉండటం ప్రతి పౌరుడి హక్కు అని వారు గుర్తుచేశారు.

